రాజమహేంద్రవరం,సెప్టెంబర్-01:ఇసుక వినియోగదారులు సెప్టెంబరు 5 వ తేదీ నుండి ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన రాజమహేంద్రవరం విచ్చేసిన సందర్భంగా స్థానిక సబ్-కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మినరల్ డవలోపమెంట్ కార్పొరేషన్ అధికారులు,జిల్లా గనుల శాఖ అధికారుల తో ఇసుక సరఫరాపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు ఇసుక సరఫర చేసేందుకు 5 వ తేది నుండి ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకొన్న వారికి స్టాక్ పాయింట్ ద్వారా ఇసుక సరఫరా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయవలసి ఉంటుందని తెలిపారు.జిల్లాలో 11 స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందని వాటి వద్ద సిబ్బందిని నియమించాలని వారు పాయింట్ దగ్గర ఉండేందుకు ఏర్పాట్లు చేయాలని,అదేవిధంగా రాంపుల వద్ద కూడా మినిరల్ డవలోపమెంట్ కొర్పొరేషన్ సిబ్బందిని నియమించే ఏర్పాట్లు చేయవలసి ఉంటుందిని అన్నారు.రాంపు వద్ద 3 గురు సెక్యూరిటి ఇద్దరు సిబ్బంది ఉండాలని స్టాక్ పాయింట్ వద్ద 3 గురు సెక్యూరిటి 6 గురు సిబ్బంది ఉండేవిధంగా చూసుకోవాలి తెలిపారు.సెప్టెంబర్ 5 వ తేదీ వరకు ఇసుక రాంపుల వద్దనుండే సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి ప్రయారిటీ ప్రకారం ఇసుక సరఫరా చేయవలసివుంటుందని ఆన్నారు.కొత్త పాలసీ వలన వినియోగదారులకు సకాలంలో ఇసుక లభ్యమగుతుందని ఆన్నారు.గోదావరి నుండి పడవలతో రాంపు వరకు ఇసుక తీసుకవచ్చే వారికి సకాలంలో డబ్బులు చెల్లించ వలసి ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన కమిషనర్ సుమిత్ కుమార్ గాంధీ,సబ్-కలెక్టర్ డాక్టర్ వావిరాల.మహేష్ కుమార్,ఆంద్రప్రదేశ్ మినిరల్ డవలోపమెంట్ కారోపరేషన్ డి.జి.ఎమ్-టి.నతానీయేలు,పి.ఆర్.ఓ-కె.నాగేశ్వరరావు,గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.ఎల్.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.